క్లుప్తంగా

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి


కరణం వెంకటేష్‌ను కలిసిన శిఖా సురేష్

చీరాల: వైఎస్సార్ సీపీని బలోపేతం చేసేందుకు అందరూ కృషి చేయాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. పార్టీ బాపట్ల జిల్లా కమిటీలో కార్యదర్శిగా పదవి చేపట్టిన శిఖా సురేష్ మంగళవారం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతానికి తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, తమపై ఉన్న నమ్మకంతో పార్టీ జిల్లా కార్యదర్శిగా పదవిని అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ ఉద్యోగి గుండెపోటుతో మృతి


అద్దంకి సుధాకర్ (ఫైల్)

అద్దంకి: మండలంలోని రామాయపాలెం గ్రామానికి చెందిన ఆర్టీసీ ఉద్యోగి అద్దంకి సుధాకర్ (48) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. 2011లో అద్దంకి డిపోలో శ్రామిక్ ఉద్యోగిగా చేరి ఎనిమిదేళ్లపాటు డిపోలో పనిచేశారు. అనంతరం 2019లో టిమ్మర్‌గా ప్రమోషన్ మీద కనిగిరికి బదిలీ అయ్యారు. 5 నెలల క్రితం చీరాలకు బదిలీ అయి విధులు నిర్వహిస్తుండగా ఆపస్మారక స్థితిలో పడి ఉండటంతో ఉద్యోగులు వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

ఘనంగా శ్రీనివాసుని కళ్యాణం


శ్రీనివాస కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న నిర్వాహకులు

చినగంజాం: స్థానిక భూదేవి సమేత భావన్నారాయణ స్వామి దేవాలంయలో వెంకటేశ్వర స్వామి తిరు నక్షత్రం (జన్మనక్షత్రం) పురస్కరించుకొని మంగళవారం రాత్రి శ్రీనివాస కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పరాశరం రామాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు మోహన లక్ష్మీ నరసింహాచార్యులు పూజాది కార్యక్రమాలతో కల్యాణాన్ని తిరుమల తిరుపతి వేద సంప్రదాయరీతిలో నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం నిర్వాహకుడు జీ పిచ్చయ్య మాస్టారు స్వయంగా కార్యక్రమాలను నిర్వహిస్తూ కళ్యాణం జరిపించారు. కళ్యాణ మహోత్సవంలో పలువురు దంపతులు పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీతో పాటు భక్తులు విశేషంగా పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అల్పాహార విందు కార్యక్రమాన్ని నిర్వహించారు.


చీరాలలో మాట్లాడుతున్న రిటైర్డు ఉద్యోగుల సంఘం నాయకులు



ఇంకొల్లులో గిడుగు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


రామాంజనేయపురం పాఠశాలలో మాతృభాషా దినోత్సవం

తేనెకన్నా మధురమైనది తెలుగు

- వ్యావహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు
- వేడుకలా తెలుగు భాషా దినోత్సవం

చీరాల అర్బన్: తేనెకన్నా మధురమైనది తెలుగు భాష. దేశ భాషలందు తెలుగు లెస్స.. అని మనందరికీ తెలుసు. పద్యాలు, కథలు, నవలలు ఇలా ఎన్నో సాహిత్య ప్రక్రియలు మన సొంతం. ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అని పేరెన్నికగన్న భాష మన తెలుగు భాష. వ్యావహారిక ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని మంగళవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు, సాహిత్య అభిమానులు అందరూ పండుగలా జరుపుకున్నారు. పేరాలలోని ఆంధ్రరత్న మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలానే జాతీయ క్రీడా దినోత్సవాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో వివిధ పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి.సాల్మన్‌రాజు, ఉపాధ్యాయులు రమణరావు, సుందరరామిరెడ్డి, చంద్రశేఖర్, శివవరప్రసాద్, రాజేంద్రప్రసాద్, గాంధీ, భానుచంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రిటైర్డు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బత్తుల బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి గ్రాంథిక వాదులతో 40 ఏళ్ల పోరాటం చేసి వ్యవహారిక భాషోద్యమాన్ని విజయవంతం చేశారన్నారు. కార్యక్రమంలో భాగి కృష్ణమూర్తి, వడలి రాధాకృష్ణ, కోడూరి ఏకాంబరేశ్వరరావు, వంగర శ్రీధర్, శివకుమార్, ప్రసాదరావు, చుండూరి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలను అనుసరించాలి..

కారంచేడు/మార్టూరు/చినగంజాం/యద్దనపూడి: దేశం కోసం ప్రాణత్యాగాలను చేసిన ఎంతో మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాల్సి ఉందని ఎంఈఓలు ఎంవీ సత్యన్నారాయణ, మొలబంటి వెంకటేశ్వర్లు అన్నారు. మండల విద్యావనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన 'తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాలను పురష్కరించుకొని గిడుగు చిత్రపటానికి వారు నివాళులర్పించారు. కార్యక్రమాలను మండలంలోని కుంకలమర్రు సీసీ పాఠశాలలో హెచ్‌ఎం పీ నాగమణి, బాబూరావులు, నందిగుంటపాలెం ప్రాథమిక పాఠశాలలో ప్రసాద్, పుష్పవల్లి పాల్గొన్నారు.

- మార్టూరు మండలంలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మార్టూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. తెలుగు ఉపాధ్యాయుడు చట్టి శ్రీనివాసరావు గిడుగు జీవిత విశేషాలను కవితా రూపంలో వినిపించారు.
- పెదగంజాం, రాజుబంగారుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి, ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. పెదగంజాంలో హెచ్‌ఎం ఎం దేవదత్తం, పీఈటీ ఎం అనిల్ కుమార్, ఎస్ శ్రీరమణ, ఎస్ రమణమూర్తి, ఏ సుబ్బరాజు, జీ హవీలాదేవి, ఏ వీరాచారి, బీ చెంచిరెడ్డి, పీ బ్రహ్మం, కే నాగరాజు, బీ నాగేశ్వరరావు, డీ సుబ్బారావు, రాజుబంగారుపాలెంలో ఉపాధ్యాయులు రంగని శ్రీనివాసరెడ్డి, పద్మనాభం తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదే విధంగా చినగంజాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం డీ రత్నకుమారి అధ్యక్షతన గిడుగు, ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.
- ఇంకొల్లు మండలం ఇడుపులపాడు విద్యా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవం హెచ్‌ఎం పిడవర్తి పేరిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఉపాధ్యాయుడు తెలుగు భాష గురించి బందారు అనిల్ కుమార్ వివరించారు.

తెలుగు భాష గొప్పది..

బల్లికురవ/అద్దంకి రూరల్/మేదరమెట్ల/జే.పంగులూరు/అద్దంకి: తెలుగు భాషను ప్రతిఒక్కరూ గుర్తించాలని రామాంజనేయపురం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కే.సాంబశివరావు కోరారు. మాతృభాషా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. 5వ తరగతి విద్యార్థి నాగచైతన్య గిడుగు వేషధారణతో ఆకట్టుకున్నాడు.

- అద్దంకి మండలంలోని మైలవరం జిల్లా ఉన్నత పాఠశాల, బొమ్మనంపాడు జిల్లా ఉన్నత పాఠశాల్లో తెలుగుభాష, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు ఎస్ నాగేశ్వరరావు, సీహెచ్‌వీ శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.
- సృజన అధ్యక్షుడు గాడేపల్లి దివాకర్‌దత్తు ఆధ్వర్యంలో కమతేశ్వరస్వామి దేవస్థానం వద్ద గల తొలి తెలుగు పద్య శాసనం, మహా భారతాన్ని పూర్తి చేసిన ఎర్రన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అద్దంకి సాహితీ కృష్ణ దేవరాయలు వీరవల్లి సుబ్బారావు, అనిల కుమార సూరి, అద్దంకి లెవీ ప్రసాద్, రోటరీ అధ్యక్షుడు చిన్ని మురళీ కృష్ణ, చప్పిడి వీరయ్య, కొల్లా భువనేశ్వరీ పాల్గొన్నారు.


మైలవరంలో గిడుగు, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


నందిగుంటపాలెంలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


పెదగంజాం హైస్కూల్‌లో స్ఫూర్తి ప్రదాతలకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


మార్టూరులో తెలుగుభాష దినోత్సవం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకం పారదర్శకమే


సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఆమంచి కృష్ణమోహన్

- నియోజకవర్గ ఇన్‌చార్జ్ కృష్ణమోహన్

మార్టూరు: అర్హులైన లబ్ధిదారులకు కుల, మత, పార్టీ రహితంగా ప్రభుత్వ పథకాలను దళారీ వ్యవస్థ లేకుండా పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన మండల కేంద్రం మార్టూరులోని సచివాలయం-3 పరిధిలోని ఆదిజాంబవ కాలనీ, గొట్టిపాటి హనుమంతరావు కాలనీలలోని ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలలోని గడప గడపకు పర్యటించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక జాతీయ రహదారి పక్కన గల ఆటో డ్రైవర్‌లు చిరకాలంగా తాము ఎదుర్కొంటున్న ఆటో స్టాండ్ సమస్యను ఆమంచి దృష్టికి తీసుకొని వెళ్లగా సంబంధించిన అధికారులతో మాట్లాడి పరిష్కారిస్తానని ఆయన హామీ ఇచ్చారు.


డ్రైనేజీ సమస్యను పరిశీలిస్తున్న ఆమంచి

అనంతరం సంపత్ నగర్ కాలనీ, మద్ది సీతాదేవి నగర్, విద్యానగర్ కాలనీలలో పర్యటించి డ్రైనేజీ సమస్యల గురించి పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ,ఎంపీపీ భూక్యా శాంతి భాయి, ఉప సర్పంచ్ కాకోలు రామారావు, మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి, రాజా నాయక్,బాబు నాయక్, సుకుందరావు, కాకోలు వెంకటేశ్వర్లు,గడ్డం మస్తాన్ వలి, రవిచంద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

'తెలుగు పలుకు' పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సృజన సభ్యులు, ఉపాధ్యాయులు

అద్దంకి రూరల్: మాతృబాషా దినోత్సవం సందర్భంగా మండలంలోని తిమ్మాయపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిభా పరీక్షలకు ఈ కరదీపిక ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో తెలుగులో మంచి మార్కులు వస్తాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి గంగాధర్, సృజన సభ్యుడు గాడేపల్లి దివాకరదత్తు, సంకా సుబ్రమణ్యం, కె. అనిలకుమారసూరి, ఈ శేషతల్పశాయి, రచయిత ప్రతాప్, చక్రాయపాలెం హెచ్‌ఎం కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజు లేఖర్ల పెన్‌డౌన్


మార్టూరులో సబ్ రిజిస్ట్రార్‌కు వినతి పత్రం ఇస్తున్న దస్తావేజు లేఖర్లు

చీరాల అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో నూతనంగా ప్రవేశపెట్టిన కార్డు ప్రైమ్ 2.0ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర దస్తావేజు లేఖర్ల అసోసియేషన్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల పాటు పెన్‌డౌన్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంగళవారం చీరాలలో దస్తావేజు లేఖర్ల సంఘం ఆధ్వర్యంలో చీరాల సబ్‌రిజిస్ట్రార్ రాధాకృష్ణమూర్తికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ముందుగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో శవనం భాస్కరరెడ్డి, ఉప్పలపాటి హేమసుందరరావు, హేమ్‌చంద్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు: నూతన రిజిస్ట్రేషన్ విధానానికి వ్యతిరేకంగా దస్తావేజు లేఖర్లు, నేడు, రేపు తమ విధులకు స్వస్తి పలుకుతూ పెన్‌డౌన్ కార్యక్రమాన్ని పాటిస్తున్నట్లు మార్టూరు దస్తావేజు లేఖర్లు మంగళవారం తెలిపారు. ఈ మేరకు మార్టూరు సబ్ రిజిస్ట్రార్ రామకోటయ్యకు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు.

వైఎస్సార్ సీపీ పాలనలో అంతా సుభిక్షం


మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న వెంకటేష్

- గడప గడపలో నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

చీరాల: వైఎస్సార్ సీపీ పాలనలో ఇంటి ముందుకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. మంగళవారం రాత్రి చీరాల రూరల్ మండలం ఈపూరుపాలెం-4 సచివాలయం పరిధిలోని బోయినవారిపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులోని ప్రతి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజా బలంతో మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలన్నారు. సమస్యలేమైనా ఉంటే వాటిని కూడా సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి కుటుంబ సభ్యులను పలకరించి ప్రభుత్వం అన్ని వర్గాల వారికి అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయాని అని అడిగి తెలుసుకున్నారు. వార్డులోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని తగు పరిష్కారం చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బోయిన కేశవులు, ఎర్రాకుల బాపిరాజు, కోటి రవి, బిట్రా శ్రీను, చప్పిడి వెంకటేశ్వర్లు, జంగిలి ఏసు, నక్కల యానాది, చప్పిడి రామచంద్ర యాదవ్, ఎర్రాకుల శ్రీను, బోయిన కృష్ణ, అంకాలరెడ్డి, ధనుంజయ, చావలి వాసు, పెరుగు ఏడుకొండలు, జగదీష్, శ్రీను, కృష్ణ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, డీఆర్‌డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా ఓటరు సర్వే


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో సరోజిని

చీరాల టౌన్: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు నమోదు, ఓటరు మార్పులు, చేర్పులు, క్లైమ్‌ల విచారణను నిష్పక్షపాతంగా చేస్తున్నాం.. అభ్యంతరాలుంటే రాజకీయ పార్టీల నేతలు నేరుగా తగిన ఆధారాలతో సంప్రదించవచ్చని చీరాల ఆర్డీవో, ఎన్నికల అధికారి పి.సరోజినిరెడ్డి సూచించారు. మంగళవారం చీరాల తహశీల్దార్ కార్యాలయంలో ఓటరు రివిజన్‌పై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఆర్డీవో సమావేశం నిర్వహించారు. అదనపు ఎన్నికల అధికారి, చీరాల తహశీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆర్డీవో సరోజిని హాజరై మాట్లాడారు. చీరాల నియోజకవర్గం (106)లో ఓటరు రివిజన్‌లో భాగంగా ఓటు నమోదు, మార్పులు, మృతిచెందిన వారి ఓట్లు తొలగింపు, ఓటరు సర్వే బూత్ లెవల్ అధికారులతో నిష్పక్షపాతంగానే చేస్తున్నామన్నారు. ఎవరి ఓట్లు తొలగించడం లేదని, అనర్హులకు ఓటు హక్కు కల్పించడం లేదన్నారు. ఈ-రోల్‌లో వచ్చిన 435 అర్జీల విచారణను త్వరగా చేయాలన్నారు. ఫారం-7కి సంబంధించి 1883 అర్జీలు, ఫారం-8కి 5045 అర్జీలు అందాయని వీటన్నింటిని విచారించి అర్హులైన వారికే ఓటు హక్కుతో పాటుగా బిచ్చగాళ్లు, అనాథాశ్రమాల్లో ఉండే వారికి ఓటు హక్కు ఎక్కడ ఉంటే వారికి అనుకూలమైన ప్రాంతంలో ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటరు రివిజన్‌కు అన్నీ రాజకీయ పార్టీలు సహకారం అందించాలని ఆర్డీవో సూచించారు. సమావేశంలో తహశీల్దార్లు ప్రభాకరరావు, అశోక్‌వర్ధన్, డీటీలు సురేష్, ఆదినారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు గుంటూరు మాధవరావు, కె.బాబ్జి, బీజేపీ భరణీరావు, టీడీపీ జనార్దన్, సీపీఎం బాబూరావు, జనసేన శివరాంప్రసాద్, బాలాజీ, తదితర నాయకులు ఉన్నారు.

తిరునాళ్లలో పాల్గొన్న ఎమ్మెల్యే

చీరాల: పట్టణంలోని విఠల్‌నగర్‌లో పోలేరమ్మ చెట్టు వద్ద మంగళవారం జరిగిన తిరునాళ్ల సందర్భంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, కౌన్సిలర్లు బత్తుల అనిల్, కంపా అరుణ్, అలానే వల్లెపు శ్రీనివాసరావు, కుంచాల ఏడుకొండలు, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, తమ్మిశెట్టి రమణ, కుంచాల శ్రీనివాసరావు, బండికళ్ళ నరేష్ తదితరులు పాల్గొన్నారు. అలానే పట్టణంలోని ఎస్‌విఎస్ అండ్ ఎస్‌జెఆర్ కళ్యాణ మండపంలో వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తిరువీధుల శ్యామలాదేవి, తిరువీధుల రవి, కాకరపర్తి సుబ్బారావు, బండారు నాగేశ్వరరావు, రమేష్, ఎ.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కరణాన్ని సన్మానిస్తున్న సభ్యులు

క్రీడలతో ఉల్లాసం, ఉత్సాహం


జే పంగులూరు: గెలుపొందిన జట్టుకు బహుమతులు అందిస్తున్న నాయకులు


పేరాలలో కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

బల్లికురవ: క్రీడలు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని ఇస్తాయని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎం అనిల్ కుమార్ అన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాలలో జాతీయ క్రీడల దినోత్సవం, తెలుగు భాషాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. విద్యార్థిని శ్రీలత ఆలపించిన వేమన పద్యాలు తోటి విద్యార్థులను అధ్యాపకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారి బీ. రవీంద్రబాబు, పీ. రవీంద్రబాబు, అధ్యాపకులు ఎన్ వేణు గోపాల్, జీటి ఆర్ లింగేశ్వరరావు, కె. రామ్మోహన్, ఐ. సుజిత, బీ. సౌజన్య, శివనాగ కుమారి పాల్గొన్నారు.

జే.పంగులూరు: మండల పరిధిలోని పంగులూరు జూనియర్ కళాశాలలో ఎస్‌ఆర్‌ఆర్ ఖోఖో అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా క్రీడాకారులు రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా వచ్చేసిన మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయిణి వెంకటసుబ్బారావు మాట్లాడుతూ ఖోఖో పంగులూరులో జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు గుడిపూడి రామారావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సామాజిక సేవకుడు టీకొట్టు కాశయ్య మృతి


చల్లా కాశయ్య (ఫైల్)

అద్దంకి రూరల్: సామాజిక సేవకుడు చల్లా కాశయ్య (64) అకస్మికంగా మంగళవారం మృతి చెందారు. పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్‌లో టీ దుకాణం నడుపుకుంటూ దశాబ్దాలుగా అద్దంకిలో స్వచ్ఛందంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు. టీకొట్టు కాశయ్యగా అందరికీ సుపరిచితులు, భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన అందించి సేవలను సద్వినియోగం చేసుకొని ఎంతో మంది ఉన్నత స్థానాల్లో ఉన్నారని స్థానికులు తెలిపారు. సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా పలు స్వచ్ఛంద సంస్థల నుంచి ప్రశంస పత్రాలు, అవార్డులు, పురస్కారాలు పొందారు.

ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీకి సెప్టెంబర్ 5 గడువు

అద్దంకి రూరల్: అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరడానికి సెప్టెంబర్ 5 తేదీ వరకు మాత్రమే గడువు ఉందని స్థానిక కేఆర్కే డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వీ. మోహన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ సంవత్సరంలో చేరుటకు ఇంటర్, ఐటీఐ డిప్లమా, ఇంటర్ ఓపెన్ కోర్సుల్లో ఏదైనా ఒకటి అర్హత కలిగి ఉండాలన్నారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు సెప్టెంబర్ 5లోపు చెల్లించాలని స్టడీ సెంటర్ దాస్ కోరారు. వివరాలకు 99124 14614, 73829 29672 నంబర్లను సంప్రదించాలన్నారు.